

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కలెక్టర్ చంద్రశేఖర్

# చివరిగింజ వరకు కొంటాం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** యాసంగి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ అన్నారు. దేవరకొండ నియోజక వర్గ పరిధిలో 15 రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేయాలని చెప్పారు. శనివారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్,. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌తో కలిసి డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు మిగతా 2లో..



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం 10, మే 2026



- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కి ఆదేశాలు
- నిమ్జ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

# నిమ్జ్ ప్రగతి పనులు వేగిరం చేయాలి

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్) పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్మెంట్‌ను పెంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మౌలిక వసతుల ఏర్పాట్లలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శనివారం కలెక్టర్ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వీరారెడ్డితో కలిసి జహీరాబాద్ రెవెన్యు డివిజనల్ అధికారి కార్యాలయంలో నిమ్జ్, పరిధిలోని భూముల అభివృద్ధి, సేకరించిన భూముల ప్రస్తుత స్థితి, పెండింగ్ సమస్యలు, స్వాధీనం చేసుకున్న భూముల చుట్టూ మిగతా 2లో..



# పంట కొనే దిక్కులేదు!

- పండించేందుకంటే అమ్మేందుకే కష్టం
- కొనుగోలుకు రైతుల పడిగాపులు
- రైతులకు అండగా బిఆర్ఎస్ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- రైతు కల్లాల దగ్గర నిరసన

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** ప్రజాపాలనలో పంట కొనే దిక్కులేదనీ, రైతులు వద్ద కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారనీ దేవరకద్ర మిగతా 2లో..



# బండి తనయుడిపై హనీట్రాప్ అస్త్రం

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమారుడిని లక్ష్యంగా చేసుకొని జరిగిన హనీట్రాప్ మరియు ఎక్స్టార్షన్ వసూళ్ల ,ప్రయత్నం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ వ్యవహారానికి ఇలా ఉన్నాయి"కోర్టు" సినిమా కథను ఆదర్శంగా తీసుకు లేని "పోక్సో" ఆపాదించి కేంద్ర మంత్రి కొడుకును బ్లాక్ మెయిల్ చేసే కుట్ర బయట పడింది. ఒక మహిళ తన కూతురిని అడ్డుపెట్టు కొని బండి సంజయ్ మిగతా 2లో..



# గాడితప్పిన లా అండ్ ఆర్డర్

- హోం మినిస్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి విఫలం : హరీష్ రావు
- మేడిగడ్డ మరమ్మతులకు రాజకీయ డ్రామాలు
- తమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై గందరగోళం సృష్టిస్తున్న కాంగ్రెస్ సర్కార్

**సిద్దిపేట, అక్షిత బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదని హరీష్ రావు ఆరోపించారు. ఒక మంత్రి ఒక విధంగా, ముఖ్యమంత్రి మరో విధంగా మాట్లాడుతున్నారని, అసలు ప్రభుత్వ వైఖరి ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి హయాంలోనే ఒప్పందం మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
ఆదివారం 10, మే 2026

# పంట కొనే దిక్కులేదు!

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలకేంద్రం శివాజీ చౌరస్తా వద్ద వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా కల్లాల దగ్గర బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ పంట పండించడానికి పడ్డ కష్టం కంటే..అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. వడ్లు కొనే వరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతు




రైతులకు బిఆర్ ఎస్ అండగా ఉంటుందనీ భరోసా ఇచ్చారు. రైతులు వడ్ల కొనుగోలు కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్న పట్టించుకునే వారు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా పాలనలో పంట పండిస్తే కొనే దిక్కులేదని మండిపడ్డారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా చివరికి పంటను కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతుందన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోస పడుతున్నారని... సందర్భం వచ్చినపుడు తగినబుద్ధి చెప్తారన్నారు. గన్ని బ్యాగులు, లారీలు, మిల్లుల కేటాయింపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తరుగు పేరిట రైతులను దోచుకుంటున్నారని తెలిపారు. మరోవైపు కొనుగోలు ఆలస్యం చేస్తుండటంతో అకాల వర్షాలతో రైతు మరింత




ఆందోళన చెందుతుందన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో జాప్యం తో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు నష్టానికి అమ్ముకుంటున్నారని తెలిపారు. బోనస్ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ ఎక్కడిక్కడ ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు. పండించిన ప్రతి గింజను కొనే వరకు రైతుల పక్షాన ఉండి పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, కౌన్సిలర్లు అయ్యాన్న, తిరుపతయ్య, రామకృష్ణ, నాయకులు గాడిల ప్రశాంత్, ఎద్దుల నాగేష్, ఆకుల శ్రీను, శ్రీనుజీ, నెహ్రూ, సాజీద్, గోవింద్ నాయక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండి తనయుడిపై హనీట్రాప్ అస్త్రం

(మొదటి పేజీ తరువాయి)

కుమారుడిని హనీట్రాప్‌లోకి దించే ప్రయత్నం చేసింది. పక్కా పథకం ప్రకారం వ్యవహరించిన సదరు మహిళ, ఆ తర్వాత భారీగా డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్‌మెయిల్‌కు దిగింది.

ఈ వేధింపులు మరియు బెదిరింపులు ఎక్కువవడంతో, బండి సంజయ్ కుమారుడు సదరు మహిళపై కరీంనగర్‌లో ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు నుండి మూడు కోట్ల రూపాయలు వసూలు చేయాలని తనను లొంగదీసుకోవాలని చూస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు మహిళ తన కుమార్తె వయస్సును తప్పుగా చూపిస్తూ ఈ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. మైనర్ అమ్మాయిని వేధించారని "పోక్సో" కేసు పెడతా అంటూ మీడియా ద్వారా రచ్చ చేస్తూ భయాందోళనకు గురిచేసే ప్రయత్నం చేస్తోంది. డబ్బులు ఆశించిన మేరకు రాకపోవడంతో, సదరు మహిళ మీడియాను ఆశ్రయించి ఈ వ్యవహారాన్ని వివాదాస్పదం చేస్తోంది. కేవలం రాజకీయంగా మరియు ఆర్థికంగా ప్రయోజనం పొందేందుకే ఈ హనీట్రాప్ డ్రామా ఆడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం పోలీసుల దర్యాప్తులో ఉంది. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ఈ "చలాకీ" మహిళా కార్యకలాపాలపై మరియు గతంలో ఆమె ఇలాంటి నేరాలకు పాల్పడిందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# గాడితప్పిన లా అండ్ ఆర్డర్

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని చెబుతున్న మంత్రి వివేక్ వ్యాఖ్యలను ప్రశ్నిస్తూ, అప్పుడే ఒప్పందం జరిగి ఉంటే ప్రాజెక్టు ఎందుకు నిర్మించలేదని అడిగారు. మహారాష్ట్రతో చర్చల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నెలరోజుల్లోనే మహారాష్ట్రతో చర్చలు ప్రారంభించామని, కానీ కాంగ్రెస్



ప్రభుత్వం రెండున్నరేళ్లు గడిచినా సరైన చర్చలు జరపలేదన్నారు. తమ్మిడిహెట్టి ప్రాజెక్టు వ్యయం రూ.17 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్లకు పెరగడం కాంగ్రెస్ అవినీతికి నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును విమర్శిస్తూ రాజకీయాలు చేస్తున్నారని, కానీ మేడిగడ్డ వద్ద దెబ్బతిన్న మూడు పిల్లర్లను ఇప్పటికీ మరమ్మతు చేయలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. కరువు పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టే రాష్ట్రానికి ఆధారమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని హరీష్ రావు అన్నారు. మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, బంగారం దొంగతనాలు, హత్య కేసుల్లో నిందితులను పట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. అయితే బీఆర్ఎస్ నాయకులపై మాత్రం వరుస కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ఒకప్పుడు లా అండ్ ఆర్డర్‌లో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఉండేదని, ప్రస్తుతం రాజకీయ వేధింపుల కోసం పోలీసులను ఉపయోగిస్తున్నారని అన్నారు. హోం మినిస్టర్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని హరీష్ రావు విమర్శించారు.

# చివరిగింజ వరకు కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

457 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ముందస్తు అంచనా వేసినట్లు పేర్కొన్నారు. మిగిలిపోయిన ధాన్యం కొనుగోళ్లు వచ్చే 15 రోజుల్లో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. దేవరకొండ డివిజన్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మిల్లర్ల సమన్వయం ద్వారా ధాన్యం వేగంగా మిల్లులకు తరలించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అవసరమైన చోట హమాలీల సంఖ్యను పెంచడంతో పాటు, అదనంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యం కళ్లాల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా త్వరితగతిన తరలింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు సకాలంలో జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ487 కోట్లు చెల్లించామని తెలిపారు. డివిజన్ పరిధిలోని 12 మిల్లులకు చెందిన మిల్లర్లు ధాన్యం సేకరణలో పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని పేర్కొంటూ అదనంగా 30 లారీలను పెంచామని, ప్రస్తుతం మొత్తం 100 లారీలతో 24 గంటల వ్యవధిలో ధాన్యం అన్‌లోడింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, ఒక వేళ వర్షానికి ధాన్యం తడిచినా కొంటుందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గానికి ఈసారి సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇప్పటివరకు 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని



తెలిపారు. డిండి ప్రాంతంలో ఇంకా వరి కోతలు కొనసాగుతున్నాయని, అక్కడినుండి వచ్చే ధాన్యం కొనుగోలుకు అనుగుణంగా కలెక్టర్, జేసీ ఆధ్వర్యంలో చర్యలుకొనసాగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలోని 12 మిల్లుల మిల్లర్లు ధాన్యం స్వీకరణలో భాగస్వామ్యం కావాలని కోరారు.ప్రస్తుతం ఉన్న 70 లారీలు సరిపోకపోతే మరిన్ని లారీలు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఏ కేంద్రంలో ధాన్యం ఎక్కువగా ఉంటే అక్కడికి వెంటనే లారీలు పంపిస్తామని చెప్పారు. వచ్చే పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చిత్తశుద్ధితో పనిచేస్తోందని. మిల్లర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రతి గింజ కొనుగోలు చేసి రైతులను ఆదుకోవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశనికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఇంచార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి ,డిఎస్ఓ వెంకటేష్, డిఎం రాంపత్తి నాయక్, డిసిఓ పత్యా నాయక్ , మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, డిటి ముబీన్, రైస్ మిల్లర్ల తరఫున వెంకన్న, శ్రీనివాస్, అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# నిమ్జ్ ప్రగతి పనులు వేగిరం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫెన్సింగ్ ఏర్పాటు తదితర అంశాలపై టీజీఐఐసీ, నిమ్జ్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. సేకరించిన భూమిలో చుట్టు పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ వేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీరారెడ్డి, జోనల్ మేనేజర్ విఠల్, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, రెవెన్యూ డివిజనల్ అధికారి దేవూజ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా సేవలు అమూల్యమైనవి

## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి ప్రశాంతి సేవాసమితిసేవలుఅమూల్యమైనవని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత అన్నారు. సత్యసాయి సేవ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ లో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి బొంతు సుమలత హాజరై ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సాయిబాబా భక్తులు చేసే సేవలు స్థిరంగా ఉంటాయని, ఎండ వేడిమి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేయడం ఆనందమని, మజ్జిగ తాగడం వలన ప్రయాణికులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలుగుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,ప్రయాణికులు ఉన్నారు.



# కుక్కడంలో ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

### మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

**మిర్యాలగూడ,అక్షిత ప్రతినిధి:**
మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు



భాస్కర్‌రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత,భక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాలుట్ల బాబయ్య,ఉర ప్రసన్న రాబర్ట్, అల్లుబెల్లి గోవింద్ రెడ్డి,గుదే శర్మ, సోములు,కర్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మను అభినందించిన "కవ్వంపల్లి"

### తండ్రి బాటలో ప్రజాసేవ కొనసాగించాలని హితవు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
రాష్ట్ర మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ ఛైర్మన్ గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని శ్రీరామ్ చక్రవర్తి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా , పీసీసీ ప్రధాన కార్యదర్శిగా, పీసీసీ సభ్యునిగా, ఏపీ హౌజ్ ఫెడ్ డైరెక్టర్ గా,



ఛైర్మన్ , మున్నూరుకాపు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షునిగా,కాంగ్రెస్ పార్టీ విద్యార్థి వసతి గృహం ట్రస్టు ఛైర్మన్‌గా, రాష్ట్ర మున్నూరు కాపు అపెక్స్ కమిటీ సభ్యునిగా అందించిన సేవలకు గుర్తింపుగానే మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ ఛైర్మన్ పదవి లభించినట్టుగా ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్రస్థాయిలో కీలకమైన నాయకులతో సత్సంబంధాలు కొనసాగించడం కూడా పదవి రావడానికి మరోకారణమని ఆయన పేర్కొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత బొమ్మ వెంకటేశ్వర్ మూడు దశాబ్దాలకు పైగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారని, అదే క్రమంలో కాపు సామాజికవర్గ పురోగతికి ఆయన చేసిన కృషి మరువలేనిదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. తండ్రి బాటలో ఆయన స్ఫూర్తితో సామాజిక సేవ కొనసాగించాలని, ఛైర్మన్‌గా మున్నూరు కాపు సామాజికవర్గ ఉన్నతికి పాటుపడాలని ఆయన ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని కోరారు.


# సౌదీ ఎడారిలో గొర్రెల కాపరిగా కష్టాలు పడుతున్న జగిత్యాల జిల్లా యువకుడు

### రక్షించి ఇండియాకు తీసుకురావాలని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

### స్పందించి, సంబంధిత అధికారులను ఆదేశించిన సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి

**జగిత్యాల అక్షితబ్యూరో:**
సౌదీ అరేబియా రాజధాని రియాద్ కు 950 కి.మీ. దూరంలోని ఎడారిలో గొర్రెల కాపరిగా అష్టకష్టాలు పడుతున్న జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం బిబి రాజ్ పల్లి గ్రామానికి చెందిన దాసరి అరవింద్ (23) ను రక్షించి, స్వదేశానికి తెప్పించాలని, మోసం చేసిన ఎజెంట్ పై చర్యలు తీసుకోవాలని అతని తల్లి రాజవ్వ హైదరాబాద్, ప్రజాభవన్ లొ 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో సీఎం రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు.

వెంటనే స్పందించిన సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి, తగిన చర్యలు తీసుకోవాలని జిఏడి ఎన్నారై విభాగం అధికారులను, జగిత్యాల ఎస్పీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సీఎం ప్రవాసీ ప్రజావాణి కో-ఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, హెల్ప్ డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి,




ఏసీపీ ఉమేందర్, వాలంటీర్ పద్మారాణి తదితరులు పాల్గొన్నారు.

అరవింద్ ఫిబ్రవరి 15న ఒక ఏజెంట్ ద్వారా సౌదీ అరేబియాకు వెళ్లాడు. అక్కడ తాగునీరు, ఆహారం, విద్యుత్, సరైన వసతి సదుపాయాలు లేక తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నాడు. ఈ మేరకు ఆయన పంపిన వీడియోలు వైరల్ అయ్యాయి. యజమాని బల వంతంగా అతని వాట్సాప్, ఫేస్‌బుక్ ఖాతాలను తొలగించి, ఇండియా సిమ్ కార్డును కూడా లాక్కున్నాడు. రూ.90 వేలు తీసుకున్న ఎజెంట్, 'ప్యాకింగ్ వర్కర్' ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి, ఎడారిలో గొర్రెల కాపరిగా పని చేయిస్తున్నాడని ఆ వినతిపత్రంలో వివరించారు.

# నిండూ నూరేళ్ళు ఆయురారోగ్యాలతో...

### మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వివాహ వార్షికోత్సవం

### మజ్జిగ పంపిణీ చేసిన వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష - నవీన్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బాటసారులకు, సామాన్య ప్రజలకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.





ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ మాట్లాడుతూ ఛైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత ఎండకాలంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో పెళ్లిరోజు సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సుధ బాలకృష్ణ నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కుమారులు అభిరామ్, రుద్రరాజు, నాయకులు గొట్టిముక్కల లక్ష్మణ్, నర్సింగ్ బలరాం, బాదం గణేష్, శేఖర్, సురేష్, నల్లాల శ్రీను, మునీర్ పాల్గొన్నారు.

# జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐయుకెఎస్ డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఈనెల 11, 12 ,13 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగు అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐయుకెఎస్ డివిజన్ అధ్యక్షులు నాగరెడ్డి రైతులకు పిలుపునిచ్చారు.

స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి రైతాంగాన్ని నిర్వీర్యం చేయటం కోసం మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందని రైతాంగం ఉద్యమంతో తోక ముడిచిందనీ మళ్లీ వాటిని అమలు చేయడం కోసం తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుందని పండిన పంట గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలను తీసుకోవడం కోసం జాతీయ ప్రథమ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, మహాసభలకు ముందు 11వ తేదీన వేలాది మందితో బహిరంగ సభనిర్వహించడంజరుగుతుందని ఈ బహిరంగ సభకు అధ్యక్షులుగా ఏఐయుకేఎస్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ కన్వీనర్ కెచ్చేల రంగారెడ్డి ప్రారంభ ఉపన్యాసంగా ఏ యూ కె ఎస్ ఆల్ ఇండియా నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, సిపిఐ




ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కె రమ , రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి రాము ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, భద్రాద్రి కొత్తగూడెం పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము తదితరులు పాల్గొని ప్రసంగించడం జరుగుతుందని తెలిపారు కావున ఈ మహాసభ సందర్భంగా జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు..ఈసమావేశంలో డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు, కే వెంకటేశ్వర్లు ,ఎన్ మంగయ్య, తాటిరాజు తదితరులు పాల్గొన్నారు.





# మిర్యాలగూడలో ట్రాఫిక్ సమస్యలకు చెక్

### - ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
మిర్యాలగూడ పట్టణ ప్రజల దశాబ్దాల ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ముమ్మర ప్రయత్నాలు చేయడంలో భాగంగా శనివారం రాత్రి సాగర్ రోడ్డుపై నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ఒన్ టౌన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఎం.నాగభూషణరావు, జె. సోమనర్సయ్య, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ పోలీసు అధికారులతో కలిసి ఆయన రహదారి పరిస్థితులను పర్యవేక్షించారు.

గత నాలుగు రోజులుగా మారుతున్న ట్రాఫిక్ గమ గమనాలు, కొత్త డివైడర్ల వల్ల కలుగుతున్న మార్పులను అధికారు లతో కలిసి విశ్లేషించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అదనపు సిబ్బంది అవసరమని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తో ఫోన్లో మాట్లాడారు మిర్యాలగూడకు అవసరమైన అదనపు పోలీస్ సిబ్బందిని వెంటనే కేటాయించాలని ఆయన కోరారు. కేవలం జరిమానాలు విధించడం కాకుండా, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కొత్తగా మారుతున్న నిబంధనల వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపకుండా చూడాలని, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులు నిర్దేశిత పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు యంత్రాంగం ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే, ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయాలన్నారు. పర్యవేక్షణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, ప్రజల క్షేమమే మొదటి ప్రాధాన్యత ట్రాఫిక్ రద్దీని తగ్గించి, సురక్షిత ప్రయాణాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు కూడా నిబంధనలను పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. నేషనల్ హైవే నిబంధనలు, పట్టణ మాస్టర్ ప్లాన్లో భాగంగా చేపడుతున్న చర్యలు భవిష్యత్తులో మిర్యాలగూడ రూపురేఖలను మారుస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## పోచమ్మవాడ ప్రభుత్వ పాఠశాలలో బోర్‌వెల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ మాసం గణేష్

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**
కరీంనగర్ పట్టణం39వ డివిజన్ పోచమ్మవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోరు వేయించారు. శనివారం బోర్ వెల్ ను స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్య ఉందనే విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయించారని తెలిపారు. పాఠశాల అవసరాల కోసం బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. హరీష్, ఉపాధ్యాయులు ఎం. రాజు, అంగన్వాడీ టీచర్ పద్మ, గోనెల రమేష్ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు, విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# హనుమాన్ శోభాయాత్ర..

### జై శ్రీ రామ్,జై హనుమాన్ అంటూ భక్తుల పారవశ్యంతో హోరెత్తిన ఊరు వాడ

**వరంగల్, అక్షిత బ్యూరో:**
ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో శనివారం ఎన్టీఆర్ నగర్ హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ నగర్ లోని హనుమాన్ దేవాలయం నుండి కాలనీలోని ప్రధాన వీధుల గుండా శోభయాత్ర నిర్వహిస్తూ.. జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలతో ఎన్టీఆర్ నగర్ ను మారు మోగించారు. డీజే పాటలతో హనుమాన్ భక్తుల ఆటపాటలతో సంబురంగా శోభయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు కొత్తపల్లి యాదగిరి, పిట్ట నగేష్, ల్యాగాల బిక్షపతి, బొల్లం రవి, పల్లెపాటి రమేష్ రెడ్డి, అబ్బరబోయిన కుమార్, గడ్డం వెంకన్న, నాయిని క్రిష్ణ, గాజే నాగరాజు, మారుతి డీజే మధు, జంగిలి సనత్, గంద్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన-2027 సక్సెస్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** జనగణన-2027లో భాగంగా నిర్వహించనున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం ఐఎంఎ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రాంరెడ్డి , అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ వో విజయలక్ష్మి, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు.

ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు.మే






10, రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. మే 11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలకపాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఐఎంఎ హాల్ నుండి పోచమ్మ మైదానం వరకు జనగణనపై నిర్వహించిన అవగాహన ర్యాలీ, డీఆర్వో విజయ లక్ష్మి, జెడ్పిసిఓ రామిరెడ్డి, సిపిఓ చంద్రకళ, మండలాల తాసి ల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వేపుర్‌లో శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### దేవాలయ ధ్వజస్థంభం ప్రతిష్టాపనకు రూ.1,50,000/- (లక్ష యాభై వేల రూపాయలు) సహకారం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**
కల్వకుర్తి మండలం, వేపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని,స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు,సమాజంలో ఐక్యత, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయి,గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి మనందరి బాధ్యత, ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో భాగ స్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉంది"అని పేర్కొన్నారు.అలాగే ఆలయ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కోసం రూ.1,50,000/- (ఒక లక్ష యాభై వేల రూపాయలు) చెక్కును



గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం. గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఆలయ అభివృద్ధికి సహకారం అందించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ..

స్వామి ఆశీస్సులతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో.మాజీ ఎంపీటీసీ రాములు,ఆలయ కమిటీ సభ్యులు పెద్ద బాలయ్య, గానుగట్ల సత్యం, వెంకటయ్య,చిన్న బాలయ్య, పెద్ద లక్ష్మయ్య,కురుమయ్య, చిన్న వెంకటయ్య, గద్ద సాయిలు,చిన్న లక్ష్మయ్యలతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

ఆదివారం 10, మే 2026

### రాష్ట్రస్థాయి 4 వ తరగతి క్రీడా పాఠశాలకు

# కొల్లాపూర్ విద్యార్థి ఎంపిక

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రస్థాయి క్రీడ పాఠశాలలకు నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. అందులో ముగ్గురు బాలికలు ముగ్గురు బాలురు ఎంపిక కావడం జరిగినది. వివిధ క్రీడా పాఠశాలలలో నాలుగో తరగతి ప్రవేశం కొరకు 30.04.2026 నుండి



01.05.2026 తేదీలలో హకీంపేట్ లో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలల ఎంపికలో మన నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని ముక్కిడి గుండం గ్రామంలో నుండి సభావాత్ చరణ్ కుమార్ వా/రా దశరథం అను విద్యార్థి ఎంపిక కావడం జరిగినది. విద్యార్థికి మన కొల్లాపూర్ మండల విద్యాధికారి పి. ఇమ్మానుయేలు విద్యార్థికి స్టేడియం గ్రౌండ్ ఇన్చార్జి అయిన సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించరు. మండల విద్యాధికారి మాటాడుతూ విద్యార్థి క్రీడా పాఠశాలకు ఎన్నిక కావడం గొప్ప సంతోషకరంగా ఉందని అక్కడి విద్యార్థులు నిర్దేశించి మీరు కూడా ఆటల పోటీలలో రాణించి మంచి నైపుణ్యంతొ నేర్చుకోని ఈ విద్యార్థి వలె స్పోర్ట్స్ స్కూల్లో సీటు సంపాదించాలి.

తరువాత రాష్ట్రం తరపున దేశం తరపున, ఆడుతూ మన కొల్లాపూర్ యొక్క విశిష్టత తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, పేరెంట్స్, రంగినేని శ్రీధర్ పిడి, అర్జున్ గౌడ్ యోగా గురువు, రిటైర్డ్ పీఈటి నారాయణ పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు యూనియన్ బ్యాంక్ వరం

**ఉచిత శిక్షణలతో స్వయం ఉపాధికి బాటలు**

**శిక్షణ అనంతరం ముద్రా రుణాలకు సైతం సహాయం**

**వనపర్తి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ వెల్లడి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ముందుకొచ్చింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా వివిధ వృత్తి ఆధారిత ఉచిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేస్తోంది. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం పదో తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు ఈ శిక్షణలకు దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. శిక్షణ కాలమంతా అభ్యర్థులకు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు.

శిక్షణ పూర్తయిన అనంతరం ఆయా రంగాల్లో స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన సలహాలు, మార్గదర్శకంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ముద్రా పథకం ద్వారా రుణాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం మగ్గం వర్క్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అనిల్‌కుమార్ సూచించారు. తక్కువ వ్యవధిలోనే శిక్షణ పూర్తి చేసి ఆదాయం పొందే అవకాశాలు ఈ కోర్సుల ద్వారా లభిస్తాయని తెలిపారు. మహిళలు, పురుషులు తమ ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు.



**సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల దినాలు**

టైలరింగ్ (30 రోజులు), మగ్గం వర్క్ (30 రోజులు), సీసీ కెమెరా టెక్నీషియన్ (13 రోజులు), ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ (31 రోజులు), ఇమిటేషన్ జ్యువెలరీ తయారీ (14 రోజులు), కొవ్వొత్తులు, అగరబత్తుల తయారీ (13 రోజులు), హౌస్ వైరింగ్ (31 రోజులు), ఎల్ఎంవీ కారు డ్రైవింగ్ (31 రోజులు), జనరల్ ఈడీపీ (6 రోజులు), ఎలక్ట్రిక్ మోటార్ రివైండింగ్ సర్వీసెస్ (31 రోజులు), సెల్‌ఫోన్ రిపేర్ అండ్ సర్వీసింగ్ (31 రోజులు), బ్యూటీ పార్లర్ (35 రోజులు), రిఫ్రిజిరేటర్ & ఎయిర్ కండిషనింగ్ వర్క్ (30 రోజులు) టూ వీలర్ మెకానిక్ (30 రోజులు), తేనెటీగల పెంపకం తేనె తయారీ (20 రోజులు), పుట్టగొడుగుల పెంపకం (10 రోజులు) వంటి అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామీణ యువతీ, యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. 8522088978, 98859 40945,7981684174

### తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా కామ్రేడ్ భీంరెడ్డి నర్సింహారెడ్డి

# 18వ వర్ధంతి వేడుకలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిది:**

తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ భీంరెడ్డి నర్సింహారెడ్డి 18వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తకోట మల్లయ్య వారి ఆధ్వర్యంలో జరిగిన



ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని భీంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, అణగారిన వర్గాల గొంతుకగా భీంరెడ్డి నర్సింహారెడ్డి చేసిన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కడెం లింగయ్య, ఎంఆర్పిఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, తిరుమలగిరి రజక సంఘం మండల అధ్యక్షులు పులిమామిడి సోమన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు,రాష్ట్ర నాయకులు మట్టిపల్లి లింగయ్య ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు జంపాల మల్లేష్, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు చేను శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఎండి రహమాన్, రజక సంఘం నాయకులు పోరెళ్ళ లక్ష్మయ్య, సోమ నరసయ్య, పులిమామిడి బిక్షం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### చలో పరేడ్ గ్రౌండ్ నేటి ప్రధాని మోదీ

# సభను సక్సెస్ చేయాలి

**వాహనాల పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి, సభను సక్సెస్ చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ టవర్ సర్కిల్లో ప్రధాని మోదీ సభకు తరలి వెళ్లే వాహనాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, కార్పొరేటర్లు , బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడోసారి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్ వస్తున్నారని, ఈ నేపథ్యంలో లక్షలాది మందితో నేడు సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలందరిపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలనే ఆలోచనతో జిల్లా పార్టీ ఉందని, ఆ దిశలో నే అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని సూచించారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని కోరారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారనీ, 3వ సారి ప్రధాని పగ్గాలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్న నేపథ్యంలో బీజేపీ



నాయకులంతా తమ అనుచరులు, టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలని కోరారు.. ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రధాని మోదీ సభ సక్సెస్ తో తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని, రాష్ట్రవ్యాప్తంగా బిజెపి గాలి వీచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కరీంనగర్ నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ ,ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్లు వంగల పవన్ కుమార్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
ఆదివారం 10, మే 2026

# నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల ఆదరాభిమానాలు మరవలేనివి

## బదిలీపై వెళ్లిన కలెక్టర్ బాధావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి?:** నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్గా 2 సంవత్సరాల పాటు జిల్లా కలెక్టర్గా సేవలందించి, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన ఐఏఎస్ ల బదిలీల్లో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్గా బదిలీపై వెళ్లిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్కు శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని ప్రదాన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ ,వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.






ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతి నిధులు కలెక్టర్కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు కలెక్టర్ సేవలను కొనియాడుతూ జిల్లా కలెక్టర్ పరిపాలనా దక్షత, ప్రజల పట్ల చూపిన సేవాభావాన్ని, విద్యా , వైద్య సేవలపై జిల్లాలో పర్యటించి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రశంసించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ....

జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ కలిసి పనిచేయడం సంతోషనీయమన్నారు. ఆయనతో కలిసి పని చేసిన సందర్భంతో ఆయన తీసుకున్న నిర్ణయాలపై ఎస్పీ అభినందించారు.

కలెక్టర్గా సేవలందించి ప్రజల, అధికారుల ప్రజా ప్రతినిధుల మందనలు పొందారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్, ప్రస్తుత ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేసిన కాలం తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైందని తెలిపారు.

జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంలో అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం వల్లే అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

విద్య వైద్యంపై అధికారుల చిత్తశుద్ధితోనే నేడు పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదే విధంగా జిల్లా విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

జిల్లాలో వైద్య సేవలను గ్రామీణ స్థాయిలో విస్తరించడం ద్వారా ప్రజల ఆరోగ్యాల సంరక్షణకు కృషి చేయడం జరిగిందన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతు సంక్షేమం, విద్య, వైద్యం, తాగునీరు వంటి అంశాల్లో జిల్లా ముందంజలో నిలవడానికి ప్రతి శాఖ కృషి చేసిందన్నారు.

జిల్లా ప్రజలు తనపై చూపిన ఆదరణ, ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనివని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. అధికారుల సహకారం లేకుండా ఏ అభివృద్ధి సాధ్యం కాదని, ప్రతి ఉద్యోగి ప్రజా సేవను బాధ్యతగా భావించి పనిచేయాలని బాదావత్ సంతోష్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వేగంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

తన పదవీకాలంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు అందించిన సహకారం మరువలేనిదని బదిలీపై వెళ్లిన కలెక్టర్ తెలిపారు.

నాగర్ కర్నూలు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ను నిర్వహించిన సందర్భంలో అధికారులు తీసుకున్న చొరవపై ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లాలో నిర్వహించిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఇక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించడం అధికారుల పాత్ర మరింత సమర్థతకు నిదర్శనం అన్నారు.

కొన్ని సందర్భాల్లో అధికారులపై కోపపడ్డ సందర్భాలు ఉంటాయని, అది పనిలో భాగమే అనే ఎవరు దాన్ని గుర్తుపెట్టుకోవద్దని తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో నెలల తరబడి రైతుల పడిగాపులు

## బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తున్నా రైతుల గోస అ ధికారులకు పట్టదా అని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున బిసి నాయకుల సమావేశంలో మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎటు చూసినా రోడ్డుపైన మొక్కలు, వడ్లు అరబోసి ఉండడంతో వ్యవసాయ మార్కెట్ కి వెళ్లి కొనుగోలు కేంద్రాలలో అక్కడ పరిశీలించగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న దన్నోజు అరవింద్ చారి ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వడ్లు, మొక్కజొన్నలు సకాలంలో కొనుగోలు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. నెలల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం మౌలిక వసతులు కూడా లేని పరిస్థితుల్లో మార్కెట్ యార్డుల్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు తరబడి ధాన్యం దగ్గర పడిగాపులు కాసే విధంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. చలికి, ఎండకు, వానకు సంబంధం లేకుండా ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వం అధికారులకు వేతనాలు చెల్లిస్తుంటే, రైతులు మాత్రం ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా నెలల తరబడి నిరీక్షించాల అని ప్రశ్నించారు. కేవలం పైపై సమీక్షలు చేస్తే సరిపోదని, అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిలదీశారు. జిల్లాలో సివిల్ సప్లై వ్యవస్థ సక్రమంగా పని చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని, అలా జరగనప్పుడు దళారులు రైతులను నిలువున ముంచి తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని, తక్షణమే ధాన్యం కాంటాలు చేసి ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు యశ్వంత్ గౌడ్, శివ, శేఖర్, రాజు, మహేందర్ నాయుడు, అంజి యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# బావిలో పడి బాలుడు మృతి

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం పెద్దకారుపాముల గ్రామంలో గ్రామంలో బావిలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసు కుంది. పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన చింతపల్లి భాస్కర్ రెడ్డి, నర్మదా దంపతుల కుమారుడు దీక్షిత్ రెడ్డి (6), వేసవి కాలం కావడంతో సరదాగా ఈత పడేందుకు వెళ్లి మాగినేని మల్లయ్య బావిలో ప్రమాదవశాత్తు జారిపడి బాలుడు మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో బాలుడు గల్లంతై నీటిలో కనిపించకపోవడంతో శనివారం వెతికి బాలుడి నీటి నుంచి బయటికి తీశారు. బాలుడు మృతి చెందిన సంఘటన వినగానే కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలము కున్నాయి. బాలుడి మృతితో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లి దండ్రులు. గ్రామ ప్రజలను కలిచివేసిన చిన్నారి మృతి ఘటన

# బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు


**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల పరిధిలోని దుబ్బ తండ గ్రామంలో ఓ అమ్మాయి కి బాల్య వివాహం చేస్తున్నారని 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ రావడంతో వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్. డి సి పి యు ప్రతినిధులు వెల్దండ కు చేరుకొని పోలీసువారి సాయంతో అమ్మాయి వాళ్ళ ఇంటికి వెళ్లి రెస్క్యూ చేసి. సి డబ్ల్యూ సి వారి ఆదేశాల ప్రకారం అమ్మాయిని నాగర్ కర్నూల్ తరలించి కౌన్సెలింగ్ నిర్వహించి. శనివారం సెకండ్ సాటర్డే కావడంతో, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు అమ్మాయికి వసతి కోసం సఖి సెంటర్లో పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వెల్దండ సీఐ . ఎస్సై. డిసిపియు మధు బాబు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ మల్లీశ్వరి . కోనేరు సంస్థ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.







## నూతన వదువరులను ఆశీర్వదించిన
# సర్పంచ్ మొట్టే కుర్మయ్య

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం, నక్కలపల్లి గ్రామ నివాసి సెల్కరపేటఈశ్వరమ్మ శేఖరయ్య కుమారుడు వరుడు కురుమయ్య వధువు తన్విక కల్యాణ వేడుక సందర్భంగా వారి ఆహ్వానం మేరకు గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య ఉపసర్పంచ్ కొత్త రవీందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, వార్డు మెంబెర్స్ దాసరి శ్రీశైలం, మొట్టే చిన్న నర్సింహా, పి.శంకర్, మాజీ వార్డు మెంబెర్ మొట్టే సుధాకర్,గ్రామ పెద్దలు కాళ్ళ స్వాములు,బండి చెన్నయ్య,సి లక్ష్మయ్య, బొల్లె చంద్రయ్య,డి దస్తగిరి, గ్రామ నాయకులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.







## ఆర్ డి టి సంస్థల ఆద్వర్యంలో చంద్రబండ తండా గ్రామ పెద్దవాగుపై చెక్ డ్యాం నిర్మాణం కోసం పరిశీలన

కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:

పెద్దకొత్తపల్లి మండలంలోని చంద్రబండ తండా గ్రామ సర్పంచ్ కేతావత్ చిట్టి శంకర్ నాయక్ ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ ఆద్వర్యంలో గ్రామ సమీపంలోని పెద్ద వాగుపై మోదుల్ రేవు దగ్గర భారీ వ్యయంతో చెక్ డ్యాం నిర్మాణం చేయడం కోసం ఆర్ డి టి సంస్థ డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ మురళీనాథ్, పి సి ఓ రామకృష్ణ ఇంజనీరింగ్ సర్వేయర్ సర్దానప్ప ఎస్ టి ఓ హరినాథ్ వి డి ఎస్ భాస్కర్ నాయక్ నిర్మాణం చేయు ప్రదేశము వాగు దగ్గరికి వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులకు మాట్లాడుతూ యాబై లక్షల రూపాయల వ్యయంతో ఈ చెక్ డ్యాం నిర్మాణం చేపట్టడం వలన చంద్రబండ తండా యాపట్ల మారేడుమాన్ దిన్నె అటు ముక్కిడిగుండం రైతుల వ్యవసాయం చేయటం కోసం ఈ చెక్ డ్యాంతో నీటిని నిలువ చేసుకోని వాడుకోవచ్చు అని తెలిపారు. ఈ నిర్మాణం చేపట్టడం కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అలాగే మండల రెవెన్యూ తహసీల్దారు, ఇరిగేషన్ అటవీశాఖ అధికారుల అనుమతులు అవసరము ఉంటుందని తెలిపారు. ఈ చెక్ డ్యాం చేపట్టడానికి వివిధ గ్రామాలు అక్కడ ఉన్న గ్రామ స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో ఉండాలనీ కోరారు. స్థానిక సర్పంచ్ చిట్టి ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్‌లు ఈ అనుమతుల కోసం అధికారులతో మాట్లాడి అను మతులు వచ్చేదాని కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడుమాన్ దిన్నె గ్రామ మాజీ ఎంపిటిసి వెంకటస్వామి గౌడు మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ పాత్లావత్ బాలు నాయక్ గ్రామ రైతులు కేతావత్ గేమ్యా నాయక్ కేళావత్ తిరుపతయ్య జరుపుల తారు నాయక్ మూడావత్ బాలు నాయక్ వేణుగోపాల్ హరిసింగ్ పాల్గొన్నారు.

## ఇప్పలపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

### గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:

ఇప్పలపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలోని కార్యక్రమాలల్లో భాగంగా గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్ సమక్షంలో ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్ ,మరియు పశు వైద్యులు రంజిత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు చూడి పరిక్షలు, ఎదకు వచ్చిన



పశువులకు ఎద సూదులు, ఎదకు రాని పశువులకు చికిత్స, నట్టల మందుల పంపిణీ,ఇతర వ్యాధుల చికిత్స నివారణ, పశు పోషకులకు సబ్సిడీ కింద గడ్డి జొన్న విత్తనాలు పంపిణీ చేశారు. అదేవిధంగా వేసవి కాలంలో పాడి రైతులు, పశుపోషకులకు పశువుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్ తో పాటు, ఉప సర్పంచ్ రాగి సాలమ్మ ముదిరాజ్ వార్డు సభ్యులు, పశు వైద్యులు రంజిత్ కుమార్, ఎల్ ఏ సి నిర్మల, చూడండి ఓ ఎస్ బాలీశ్వరయ్య, గోపాల మిత్ర నాసరయ్య, పాడి రైతులు, గ్రామ ప్రజలు మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు

# స్వీయ జనగణనకు నేడు ఆఖరు

### ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి:

స్వీయ జనగణనకు ఒక్కరోజే అవకాశం మిగిలి ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుంచే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తిగా చేయవచ్చని, నచ్చిన భాషను ఎంపిక చేసుకుని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుంచి ప్రారంభమైన ఆన్‌లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10తో ముగుస్తుందని పేర్కొన్నారు.



జనగణన ప్రక్రియలో మొదట స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు.

దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల సమన్వయానికి జనగణన కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు కూడా తమ ప్రస్తుత నివాసం నుంచే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు.

జనగణన సందర్భంగా కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే వినియోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ నమోదు అనంతరం ఎన్యుమరేషన్ ఐడి అందుతుందని, ఆ నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు.

ఒక్కరోజే గడువు ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ జనగణనలో పాల్గొనాలని కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.

# లింగమయ్య చెరువును అభివృద్ధి చేద్దాం

### ఇరిగేషన్ అధికారులతో చెరువు పరిశీలిస్తున్న సర్పంచ్

అచ్చంపేట అక్షిత ప్రతినిధి:

అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం వల్లభాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మానాజీపేట గ్రామంలో లింగమయ్య చెరువు ను శనివారం నీటి పాదర శాఖ ఇరిగేషన్ అధికారులు మరియు గ్రామ సర్పంచు సుమతమ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చెరువుకట్టను తూములు కట్ట వెడల్పు గురించి చెరువు సందర్శించి మరమతుల గురించి ఏఈ తో మాట్లాడడం జరిగింది. త్వరలోనే ఇట్టి పనులు ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చొరవతో నిధులు మంజూరు చేయించి పనులు చేపడతామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సుధాకర్ తదితరులు ఉన్నారు.



## ఇల్లందులో జరిగే అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : గుమ్మడి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షిత ప్రతినిధి:

భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. ఏఐయుకేస్ జాతీయ కన్వీనర్.కె రంగారెడ్డి లు ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ

మే 11న ఇల్లందులో జరుగు భారీ బహిరంగ సభ ను వేలాది మంది రైతు కూలీలు ప్రజలు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహా సభలు ఇల్లందులో, మే 11 న, వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందన్నారు. 12 ‘13 న,400 మంది ప్రతినిధులు 16 రాష్ట్రాల నుండి హాజరవుతున్నారని వెల్లడించారు.

ఈసభల విజయవంతనికి కృషి చేయాలని వారు కోరారు.




అమెరికా –భారత్ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి, కేంద్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన ఒప్పందాలను అమలు చేయాలి.

రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలే ప్రధాన కారణం ఫలితంగా రైతులు చేసిన అప్పులు తీర్చే దారి లేక అర్ధాంతరంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారన్నారు పాలకుల తప్పుడు విధానాల వల్ల రైతులు నష్టపోవడమే కాక పంటలు వ్యాపారుల చేతుల్లోకి పోయి ధరల మంటలు మండుతున్నాయని ఫలితంగా ప్రజలు రైతులు కూలీలు మొత్తం ప్రజలు అన్ని విధాల ఇబ్బంది పడవలసి వస్తున్నదని ధరల భారం అనుభవించవలసి వస్తుందని అన్నారు.

ఇల్లందులో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ ప్రెస్ మీట్‌లో సిపిఐ(ఎం ఎల్) ప్రజాపంథా మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం. ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర వెంకన్న. అమరలపూడి రాము. రైతు సంఘం జిల్లా నాయకులు బానోత్ ధర్మ. మాస్లైన్ కొత్తగూడెం మండల కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం. ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ఘనంగా రుద్రారం ఉప మండల హిందూ సమ్మేళనం

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

రామడుగు ఖండ లోని రుద్రారం ఉపమండలం రుద్రారం, రంగశాయిపల్లి, దత్తోజి పేట , కొత్తపల్లె హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని రుద్రారంలోని స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన కరీంనగర్ విభాగ్ శారీర ప్రముక్ చమల కిరణ్ జి మాట్లాడుతూ సమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని , హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం , ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. మహిళా వక్త గుండ్లపల్లి త్రివేణి, హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. హిందూల ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశం, ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిరంతరయంగా పని చేసిందన్నారు. నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సంఘం దేశహితం కోసం ఎల్లవేళలా పనిచేస్తూ ముందు కొనసాగుతుందన్నారు. పంచాంగ కర్త సిద్ధాంతి, ఆధ్యాత్మిక ప్రవర్తనాచార్యులు, శ్రీ జగన్నాథ వేద పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ




జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు మాట్లాడుతూ హిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. హిందూ సమ్మేళనం సందర్భంగా యజ్ఞం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులచే నాటికలు, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి బాధ్యులు, లక్కాడి సందీప్ రెడ్డి, పాకాల రాముడు, కలిగేటి ఎల్లన్న, జనార్ధన్ గౌడ్, యమ కొమురయ్య, మడుపు సత్యనారాయణ చారి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, చెన్నూరి శ్రీకాంత్ రెడ్డి, గోపు మహేందర్ రెడ్డి, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# తాండ్రలో ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ రడినెస్ మేళా

## సమ్మర్‌లో అంగన్వాడీ టీచర్స్‌కి మరియు వాలంటర్లకి శిక్షణ

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**

కల్వకుర్తిరూరల్,మే 9,జనసాక్షిన్యూస్:-కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో నీ అంగన్వాడి కేంద్రం దగ్గర ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం,శనివారం రెండు రోజులుఅంగన్వాడి టీచర్స్ కి స్కూల్ రెడీనెస్ మేళా నిర్వహించాలి అందులో భాగంగా 3సంవత్సరాల నుంచి 6సంవత్సరాల పిల్లలు,తల్లులకు పాఠశాల సంసిద్ధత కు ఏవిధంగా చేయాలి అనే దానిగురించి అలాగే 3వ,4వ, 5వ తరగతి పిల్లలు తెలుగు,గణితం పైన పిల్లలకు ఏ విధంగా చెప్పాలి అని శిక్షణ ఇవ్వడం జరిగింది.

అలాగే సోమవారం నుంచి బుదవారం వరకు ప్రతి గ్రామం లో స్కూల్ రెడీనెస్ మేళా నిర్వహించాలి అలాగే 6వారాల పాటు పిల్లల తల్లులకు వాట్సప్ మెసేజ్ లు మరియు వీడియో పంపడం జరుగుతుంది అని తెలిపారు. 6వ తరగతి కి వెళ్లబోయే పిల్లలుతెలుగు,గణితం పైనబాగా పట్టు సాధించాలి అని వాలంటీర్ ద్వారా బోధన చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే పిల్లల



సృజనాత్మకతను వెలికి తీసి జ్ఞానాన్నిపెంపొందించడం అలాగే పిల్లలు డ్రాయింగ్ వేయడం ఇదంతా పిల్లల యొక్క శరీరక ఎదుగుదల,సుష్మ స్థూల ఎదుగుదల గురించి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ఏ.మల్లేష్ ,మాధవి. పర్వతాలు. పలు గ్రామాల అంగన్వాడి టీచర్స్,ఈ శిక్షణ లో ప్రథమ్ సశీస్థ జిల్లా కొ ఆర్డినేటర్ గోపాల్ పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## దోసపాటి గోపాల్ పిలుపు

**మునగాల, అక్షిత న్యూస్:**

మునగాల( కొక్కిరేణి) యశోద హాస్పిటల్ మరియు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే లైన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్ పిలుపు నిచ్చారుశనివారం కొక్కరేణి గ్రామంలో ములకలపల్లి కుమారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎం కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపునుఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కార్పొరేట్ యుగంలో వైద్యం పేదలకు మరింత దూరం అయిందని ఇలాంటి వైద్య క్యాంపులను పేద ప్రజలు ఉపయోగించుకోవాలనిఆయన పిలుపునిచ్చారుపేద ప్రజలకు చిన్నచిన్న జబ్బులకు కూడా వైద్యం అందటలేదని ప్రభుత్వ వైద్యం బలోపితం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు గ్రామాల్లో ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు కొక్కిరేణి లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో కంటి గుండె ఆర్తో స్త్రీల వైద్య నిపుణులు పాల్గొని సుమారు 500 మందికి మెడికల్ చెక్ అప్ నిర్వహించడం అభినందనీయం ఆయన అన్నారు ఇలాంటి మెడికల్ క్యాంపులకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు ఈ క్యాంపులో గుర్తించిన కంటి పరీక్షలకు సూర్యాపేట లైన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ



యొక్క కార్యక్రమంలో ఎం కె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములుఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాసరావు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి గ్రామ సర్పంచ్ దాసరి శీను మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు దిరావత్ రవి కెవిపి జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు మిట్ట కడుపుల ముత్యాలు పుట్టెపు సైదులు ఎస్కే సైదా కలకోవా సర్పంచ్ వెంకటాద్రి ఎం కె ఆర్ ఫౌండేషన్ సెక్రటరీ ములకలపల్లి కార్తీక్ ఇంటూరు హుస్సేన్ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం నందిగామ పెదరాములు ములకలపల్లి ఝాన్సీ లక్ష్మి ములకలపల్లి నాగరాజు వసంత్ నవీన్ పుట్టెపు గోపి విజయ తదితరులు పాల్గొన్నారు



# రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ

## డి.ఎస్.పి వెంకటేశ్వర్లు

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు, ఋూ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.



రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డిఎస్పీ కోరారు.

# తుమ్మల చొరవతోనే భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధి

## భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం(అక్షిత ప్రతినిధి):** భద్రాచలం ఏజెన్సీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకే దక్కుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా తుమ్మల అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాచలంలో కరకట్ట నిర్మాణం, సీసీ రోడ్లు, రామాలయ అభివృద్ధి పనులు, 2013లో జరిగిన గోదావరి పుష్కరాల విజయవంతం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలను సైతం ఏజెన్సీ




వాసులకు అందించిన ఘనత మంత్రి తుమ్మలదే అన్నారు. అలాగే ఖమ్మం నుంచి వాజేడు మండలం లొట్టిపిట్టగండి వరకు అనేక చోట్ల రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు కాజ్‌వేలు, హైలెవల్ వంతెనలు నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పార్టీలకతీతంగా అందరి మన్ననలు పొందిన తుమ్మల సేవలు ఎన్నటికి మరువలేమన్నారు. టీడీపీ హయాం నుంచి నేటి వరకు జిల్లా ప్రగతిలో తుమ్మలది చెరగని ముద్రన్నారు. అనంరతం తుమ్మల అభిమాన సంఘం నాయకులు ఎస్.ఎ. రసూల్ మాట్లాడుతూ 40 ఏళ్లుగా దిగ్విజయంగా ప్రజా సేవలో కొనసాగుతున్న తుమ్మల నాగేశ్వరరావు సేవలు మరువలేనివన్నారు. తుమ్మల అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే తుమ్మల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాసరావు, దారపునేని రాంబాబు, యశోద రాంబాబు, వెంకటరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.